# ఇది డంపింగ్ యార్డ్ అనుకుంటున్నారా అయితే పొరపాటే

**చల్లపల్లి మండలం రామానగరం 12వ వార్డు లోని ఒక రోడ్డు ఇటీవల కాలంలోనే కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్డు వేశారు.**





**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

గవర్నమెంట్ సొమ్ము పోతే నాకేంటి గ్రామ ప్రజలు చిన్న పిల్లలు సైతం ఇబ్బందులు పడి రోగాలు పాలు అయితే నాకేంటి ఈ మురుగునీరు గాజు సీసాలు బాటిల్స్ వాళ్ల కాళ్ళకి గుచ్చుకుని గాయాలు అయితే నాకేంటి . అంటూ రెచ్చిపోయి అహంకారం చూపించి మహిళలను చూడకుండా ఇష్టం వచ్చినట్టు నోరు పారేసుకు ని ఇష్టరాజ్యంగా ప్రహరీ గోడలు బద్దలు కొట్టుకుంటూ ఇరుకు సందులో పెద్ద మిషన్లు పెట్టి అతను పని చేసుకుంటూ వెళ్ళాడు. ఆరో నెంబరు కాలువ మైలుజవాను వికృతి చేష్టలు ఇప్పటికైనా పై అధికారులు



అతని నోరు పై తాళం వేస్తారో లేదో చూడాలి. ఈ పని జరిగే మూడు రోజులు అవుతున్న పట్టించుకోని శానిటరీ ఇన్స్పెక్టర్ పంచాయతీ వారు 12వ వార్డులో గ్రామ ప్రజలు చేసుకున్న పాపము అనుకుంటా... గవర్నమెంట్ వారికి ఇంటి పన్నులు వగైరా బిల్లులు చెల్లించకుండా అక్రమంగా నివసిస్తున్నారని బాధపడుతున్నట్లు ఉన్నారు. పంచాయతీ వారు చిన్నపిల్లల సైతం స్కూలుకి వెళ్లాలంటే రోడ్డు మీదకు రావాలంటే భయపడుతున్నారు. మురుగు కంపుతో ఇంకా ఎన్ని రోజులు పడుతుందో అది క్లియర్ చేయడానికి ఎదురు చూడాల్సిన అవసరం ఉంది.

# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బాపట్ల జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై నిషేధం

## కలెక్టర్ వెంకట మురళి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 23:**

జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది బ్లాక్ బర్లీ పంట సాగును పూర్తిగా నిషేధించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే రైతులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మురళి అధ్యక్షతన, మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రైవేట్ బయ్యర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది కంపెనీల హామీలతో రైతులు అధికంగా బ్లాక్ బర్లీ సాగు చేశారని తెలిపారు. అయితే కొనుగోలు సమయంలో కొన్ని కంపెనీలు వెనకడుగు వేసిన నేపథ్యంలో, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గతంలో డిమాండ్‌కు మించి సాగు జరగడం వల్ల మార్కెట్‌లో ధరలు గణనీయంగా పడిపోయాయని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపిందని ఆయన వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో బ్లాక్ బర్లీ పంట సాగు చేయకూడదని, ఇది పూర్తిగా నిషేధితమని పునరుద్ఘాటించారు. నర్సరీలలోనూ బ్లాక్ బర్లీ నారు సాగు చేయటం నిషేధమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరు సాగు చేస్తే, వ్యవసాయ శాఖ అధికారులు పంటను ధ్వంసం చేయడంతో పాటు నేరుగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయక పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే పండించిన బ్లాక్ బర్లీ పొగాకును రైతులు ప్రైవేట్ కంపెనీలకు విక్రయించవచ్చని కలెక్టర్ తెలిపారు. అయితే వర్షాల ప్రభావం నుంచి రైతులు పండించిన పొగాకు పంటను రక్షించుకోవాలని,



తేమ శాతం 20% మించిన బేళ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి అపోహలకు లోను కాకుండా ప్రభుత్వంపై నమ్మకంతో ఉండాలని, ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి రైతు పండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. పొగాకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు.

# గ్రామీణ వైద్యుల ఐక్యతకై ముమ్మర పోరాటం -డా. కొండిశెట్టి సురేష్‌బాబు



**పెన్ పవర్, గుంటూరు, జులై.23.**

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి రాజ్య, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేందుకు జాతీయ ఆర్ఎంపీ, పిఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షుడు డా. కొండిశెట్టి సురేష్‌బాబు ముమ్మర పోరాటానికి పిలుపునిచ్చారు. విజయవాడలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుంచి సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆర్.ఎం.పి. అసోసియేషన్ అధ్యక్షుడు . అశోక్ ఉక్కుల, ఆంధ్రప్రదేశ్ ఆర్ ఎం పి ఏ డబ్ల్యు. రాష్ట్ర అధ్యక్షుడు బి . ఆర్.అంజనేయులు, మచిలీపట్నం, మార్కాపురం నుండి . మౌస్లీ, విశాఖపట్నం నుండి ఆర్.ఎస్. నాయుడు తదితరులు హాజరై సంఘ ఐక్యతపై ప్రాధాన్యతను గుర్తు చేశారు. మీ నమ్మకమే నా బలగమై ఉంది.కొండిశెట్టి సురేష్‌బాబు సమావేశంలో ఉద్గారంగా మాట్లాడిన సురేష్‌బాబు , మీ విశ్వాసంతోనే ఈ పదవిలో కొనసాగుతున్నాను. రేపటి రోజుల్లో ఎవరికి పదవులు ఇవ్వాలన్నా, మీ అనుమతితోనే ఇస్తాను. మీ తర్వాత వచ్చిన వారి మాటలతో కాదు. అని స్పష్టం చేశారు. అలాగే, గతంలో నేను ఏం చేశానో గూగుల్‌లో .కొండిశెట్టి సురేష్‌బాబు. అని వెతకండి. నేను కరోనా సమయంలో ఎలా పనిచేశానో గూగుల్ కూడా చెబుతుంది. నేను ప్రాణాన్ని లెక్కచేయకుండా, సభ్యుల కోసం అహర్నిశలు కృషి చేశాను. అందుకే ఈ సంఘానికి నేను జీవితాంతం సేవ చేస్తాను. అని వ్యాఖ్యానించారు. ఐకమత్యమే పరిష్కారానికి మార్గం నాయకులు ఐకమత్యంతో కలిసిరాలేకపోతే, మన సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరిస్తాయి? ప్రభుత్వాలపై విమర్శలకన్నా ముందు మన ఆత్మ పరిశీలన అవసరం. మన మధ్య ఐక్యత లేకపోతే, దానిపై బాధ్యత మనదే. అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దొంగ నాయకుల మాయకి లోనవద్దు కరోనా సమయంలో ఎవరూ ముందుకు రాలేదు. తిండి లేక ఆకలితో ఉండే సభ్యుల పరిస్థితిని చూసి భయపడ్డాను కానీ ఆగలేదు. అలాంటి సమయంలో బయటికి రావాలంటే చచ్చిపోతాం అని భయపడే నాయకులను సభ్యులు నమ్మరాదు. వాళ్లు మాత్రం కార్పొరేట్ సంస్థల దగ్గర చందాలు వసూలు చేస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా సభ్యులకు ఇవ్వరు" అంటూ కొందరు నాయకులపై ఘాటుగా విమర్శించారు. అక్కినేని హాస్పిటల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి మద్దతు తెలిపిన అక్కినేని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అక్కినేని మనీ కి సురేష్‌బాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఇచ్చిన మద్దతు జీవితాంతం మర్చిపోలేను. ఇది మన అందరి ఐక్యతకు చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది అని కొనియాడారు.

# సేద్యానికి సాంకేతికత తోడైతే రాష్ట్ర వ్యవసాయరంగం ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తుంది

**అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు సృష్టిస్తున్న టెక్నాలజీ వినియోగాన్ని వ్యవసాయానికి జోడించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని స్వాగతిస్తున్నాను. : ప్రత్తిపాటి.**

**తక్కువ ఖర్చుతో అధిక దిగుడి.. విత్తనం నుంచి విక్రయం వరకు సరైన విధానాలు అమలైతేనే అన్నదాతల లోగిళ్లు కళకళలాడతాయి : ప్రత్తిపాటి**

**అర్హుడైన ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ సాయం అందాలన్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని రాష్ట్ర రైతాంగం హర్షిస్తోంది.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 23:**

చిలకలూరిపేట : గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రాష్ట్ర వ్యవసాయరంగానికి ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త జవసత్వాలు అందించారు. గత పాలకుల్లా మోసపు వాగ్దానాలతో రైతుల్ని వంచించకుండా కష్టకాలంలో వారికి అండగా నిలిచారు...నిలుస్తున్నారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు నష్టపోకూడదనే మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి. సకాలంలో కొనుగోళ్లు జరిగేలా చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించారు. ధరపతనమై దిగాలుపడిన మామిడి రైతులకు ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కేంద్రం : రాష్ట్రం చెరిసగం భారం భరించేలా టన్ను తోతాపురి రూ.11490కి కొనుగోలుచేసేలా కేంద్రాన్ని ఒప్పించారు. జ్యూస్ ఫ్యాక్టరీలు, వ్యాపారులతో నిత్యం కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నారు. పంటల వివరాలపై శాటిలైట్ సర్వే.. ఏఐ పరిజ్ఞానం వినియోగించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనతో రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా వృద్ధి చెందుతుంది. ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయరంగంలో సాంకేతికతను జొప్పించడం ద్వారా తక్కువ శ్రమ..ఖర్చుతో అధిక లాభాలు సాధించేలా రైతులకు మేలుజరిగేలా ముఖ్యమంత్రి కొత్త ఆలోచనలు చేయడం నిజంగా రాష్ట్ర రైతాంగం సంతోషించాల్సిన అంశం. మంగళవారం ముఖ్యమంత్రి వ్యవసాయశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు నూతన సంస్కరణల అమలు దిశగా కార్యాచరణ అమలుచేయాలని



అధికారుల్ని ఆదేశించడం అభినందనీయం. పంటల వివరాలపై సమగ్ర శాటిలైట్ సర్వే చేపట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో సాగును కొత్తపుంతలు తొక్కించాలన్న చంద్రబాబు ఆలోచనలు అమలైతే రాష్ట్ర వ్యవసాయరంగం వినూత్నమార్పులతో వేగంగా వృద్ధి చెందుతుంది. డ్రోన్ వినియోగం.. ఏ.ఐ పరిజ్ఞానంతో పాటు.. శాటిలైట్ సర్వేతో గొప్ప ఫలితాలు సాధించవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు తగిన అవగాహన...శిక్షణ కల్పిస్తే సేద్యంలో గొప్ప ఫలితాలు సాధించవచ్చు. అర్హుడైన ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ సాయం అందాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని రైతాంగం హర్షిస్తోంది. రాష్ట్రంలోని ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ ద్వారా లబ్ధి కలగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని రాష్ట్ర రైతాంగం హర్షిస్తుంది. పథకానికి అర్హులుగా ఇప్పటికే 47లక్షల పైచిలుకు రైతాంగాన్ని గుర్తించినట్టు అధికారులు చెప్పగా.. ఈ కేవైసీ.. ఈ %--% పంట ద్వారా అర్హులైన రైతుల్ని గుర్తించి, పథకం ప్రయోజనాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు రైతులకు మేలు చేస్తాయి. విత్తనాలు... ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో పాటు.. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన దిశగా, భూసర్వేలోని సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన కార్యాచరణ అమలుచేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో రైతులు ఎదుర్కొంటున్న సర్వే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయి. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలి

## కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జులై.23**

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ గోరంట్ల, గాయత్రీ నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, డ్రైనేజి కనెక్షన్ లేని వాటికి మార్టిగేజ్ మంజూరు నిలిపివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల



మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. భవనం నుండి మేజర్ డ్రైన్ వరకు డ్రైనేజి కనెక్షన్ వారే ఇచ్చుకోవాలని, లేని వాటికి మార్టిగేజ్ మంజూరు చేయడం నిలిపి వేస్తామని తెలిపారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం చౌడవరంలోని సిఆర్ కాలనీలో పర్యటించి, కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అంచనాలు సిద్దం చేయాలని, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ఎస్ఎస్ ఐజాక్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బజరంగ్ రామకృష్ణ.

**పెన్ పవర్, గుంటూరు, జులై.23**



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బజరంగ్ రామకృష్ణను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు ఈసందర్భంగా, రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనని నియమించడం పట్ల జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకి జిల్లాలోని సీనియర్ నాయకులకు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలిపారు. గతంలో నేను గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 44వ డివిజన్ అధ్యక్షుడిగా మజ్దూర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిజెపి జిల్లా కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ గోరక్షా సమైక్య ప్రధాన కార్యదర్శిగా నిబద్ధతతో పనిచేశానని తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పార్టీ పటిష్టతకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# గుంటూరు నగరంలోని ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షించేందుకు
# ద్విచక్ర వాహనంపై ఎస్పీ సతీష్ కుమార్

**పెన్ పవర్, గుంటూరు, జులై.23**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మోహరింపు. వాహన రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పలు ట్రాఫిక్ డైవర్షన్లు అమలుచేస్తూ, వాటిపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు సూచికలు, సూచన బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక. ఎస్పీ పర్యటనలో సందర్శించిన ప్రధాన ప్రాంతాలు . కంకర గుంట అండర్ పాస్ బ్రాడిపేట లక్ష్మీపురం . లాడ్జ్ సెంటర్ శంకర్ విలాస్ సెంటర్అరండల్ పేట మూడు వంతెనలు . కొత్తపేట నాజ్ సెంటర్ . ఉమెన్ కాలేజ్ సెంటర్. చేపట్టిన ముఖ్య చర్యలు . వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో (డొంక రోడ్డు మూడు వంతెనలు, కంకరగుంట అండర్ పాస్) నీటిని తొలగించేందుకు మోటార్ల ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం. రద్దీ సమయాల్లో అత్యధిక సిబ్బంది మోహరింపు. హెవీ వాహనాల మళ్లింపులు. అమరావతి వైపు నుండి వచ్చే హెవీ వాహనాలను . లాడ్జి సెంటర్ లక్ష్మీపురం . కంకరగుంట ఫ్లైఓవర్ మార్గంగా అనుమతి. కొన్ని వాహనాలు లాడ్జి సెంటర్ శ్రీనగర్ మూడు వంతెనల బ్రిడ్జి మార్గంగా అనుమతి. కొన్ని హెవీ వాహనాలను చిల్లీస్ సెంటర్ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి మణప్పురం బ్రిడ్జి మీదుగా నగరంలోని అనుమతి. ట్రాఫిక్ డైవర్షన్ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు



పలు సూచిక బోర్డులు, చిత్ర పటాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. వాహనదారులకు విజ్ఞప్తి ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించండి. వారికి సహకరించి నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడండి. మీరు ఇచ్చే సహకారం నగర ట్రాఫిక్



నిర్వహణను మరింత ప్రభావవంతంగా మార్చుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఈస్ట్ డిఎస్పి అజీజ్ , వెస్ట్ డిఎస్పీ అరవింద్ , ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ , ఈస్ట్ మరియు వెస్ట్ ట్రాఫిక్ సీఐలు అశోక్ , సింగయ్య లు, అరండల్ పేట సీఐ ఆరోగ్య రాజు , ఇతర ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 23**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం స్థానిక ఎన్జీవో కాలనీలో రూ.11 లక్షల జనరల్ ఫండ్‌తో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుందని, నరస రావుపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో స్టార్ 1 ర్యాంకు సాధిం చడం గర్వకారణమని తెలిపారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేనల సమిష్టి కృషి వల్ల ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. నరసరావు పేట మున్సిపాలిటీని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఆత్మరక్షణ. పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ.



**పెన్ పవర్, గుంటూరు, జులై.23**

సిమ్స్ కాలేజీ నందు విద్యార్థినులకు ఆత్మరక్షణ సెమినార్... గుంటూరు నందు గల ది పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మరియు చీఫ్ ఇన్స్ట్రక్టర్ మహ్మద్ సంధాని ఆధ్వర్యం లో సిమ్స్ కాలేజ్ నందు విద్యార్థి నులకు ఆత్మరక్షణ మెళకువలను మరియు దాని అవసరాన్ని గురించిన సెమినార్ గురువారం సిమ్స్ కాలేజీ లో జరిగినది. ఈ కార్యక్రమంలో సిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్,ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

## కొత్తమాజేరుకు రాకపోకల పునరుద్ధరణకు అధికారుల చర్యలు

**కొండ రాళ్లు తెచ్చే ప్రయత్నంలో ఆర్ అండ్ బీ అధికారులు**

**మరోవైపు విస్తృతంగా గుర్రపు డెక్క తొలగింపు చర్యలు**





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామానికి రాకపోకల పునరుద్దరణకు అధికారులు చర్యలు చేపట్టారు. గుండేరు మేజర్ డ్రైనేజీలో ఎగువ నుంచి కొట్టుకు వస్తున్న ముంపు నీరు మళ్ళింపు, గుర్రపుడెక్క తొలగింపు చర్యల నేపథ్యంలో ఒరవడికి వంతెన అప్రోచ్ రోడ్డు కింద ఊళ పడి భారీ గండి పడింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలతో ఆర్.అండ్.బీ అధికారుల పర్యవేక్షణలో ఈరోజు సాయంత్రం మెటీరియల్ తెచ్చి గండి పూడ్చనున్నారు. కొండ రాళ్ల తరహా మెటీరియల్ తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. మరోవైపు డ్రైనేజీ శాఖ డీఈఈ జే.బాబూ నాయక్ ఆధ్వర్యంలో గుర్రపు డెక్క తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గండి వద్ద పరిస్థితిని మండలి వెంకట్రామ్ పరిశీలించారు. సాధ్యమైనంత వేగంగా గండి పూడ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్.అండ్.బీ అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించినట్లు తెలిపారు. జనసేన గ్రామ అధ్యక్షులు బండి నాగార్జున, టీడీపీ నాయకులు బొర్రా అగ్గిరాముడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు

### ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 23:**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో చేతి పంపులు లేని నిరుపేదలకు చేతి పంపులు వేయుటకు మండల పరిషత్ నిధుల నుండి గ్రామానికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసిన నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా చేతి పంపులు లేని నిరుపేదలను గుర్తించుట కొరకు తానే స్వయంగా ఇంటింటికి తిరిగి సర్వే చేసి అర్హులను గుర్తించటం జరుగుతుంది అని తెలియ జేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకోవటం, నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సహాయం చేయటం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు తెలిపారు. తన సెగ్మెంట్ లో నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుతో పాటు ఎంపీపీ శ యారం ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు లకు కూడా ఎంపీటీసీ సభ్యులు తాంద్ర ధన్యవాదాలు తెలియ జేశారు. గ్రామంలో బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా స్వయంగా తానే తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టిన ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తారు అని ప్రజలు అభినందిస్తూ కొనియాడటం విశేషం. ఇంటింటికి తిరిగి సర్వే చేసే కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు తో కలిసి టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్న, నాయకులు దొడ్డక షరీఫ్ యాదవ్, కార్తీక్, పులుగు సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రావినూతల అనిల్, అలీబాబు, పంచాయతీ వార్డు మెంబర్ బాపట్ల పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో స్వర్ణయుగం

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో పోలవరం ప్రాజెక్టు ను వైసీపీ నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిందని వివరిస్తూ గ్రామంలో ఒక్కో కుటుంబానికి అందిన లబ్ధిని గురించి ప్రజలకు వివరించి తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు, దీర్ఘ కాలంగా పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాల గురించి స్పందన అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నేతలు కర్రా సుధాకర్, పర్చూరి దుర్గా ప్రసాద్,బండే శ్రీనివాసరావు,బండే



రాఘవ, మండలి రామ్మోహన్ రావు,మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, దాసినేని శ్రీనివాసరావు, మెరుగు సోమిరెడ్డి, బచ్చు గోపాల్ కృష్ణా, జొన్నగూటి వెంకన్న, బచ్చు మురళీ, బచ్చు రంగనాథ్ , బచ్చు వేణుగోపాల్, తోట సురేష్, బచ్చు వెంకట కృష్ణారావు,దాసినేని సాంబయ్య ,కంచర్ల ఆనంద్, కమ్మిలి సుబ్రమణ్యం, గాలం శ్రీను,పిల్లి మల్లికార్జున రావు, జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు, కటికల బాలాజీ,కొల్లూరి ఇమ్మనియేలు,నాగిడి రాంబాబు,గోశాల బాల కోటేశ్వరరావు,కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, బొంతు రవి చంద్ర, మట్టా బాపూజీ, చెన్నగిరి అయ్యప్ప,చెన్ను గురుమూర్తి, షేక్ బాబావలి,చిరువోలు నరసింహారావు, బచ్చు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ జగన్ మోసాలు - ఇక్కడ రజినీ వేషాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు,సవాల్ స్వీకరించే దమ్ము లేదా..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 23:**

పట్టణంలోని స్థానిక పత్తిపాటి గార్డెన్లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశ నిర్వహించారు బాబు షూరిటీ - మోసం గారంటీ అనే పేరు మీద పేటలో ఒక సభను ఏర్పాటు చేసి, ప్రజల తిరస్కరణకు గురైన నాయకులందరినీ పోగేసి బాబు పాలన మీద, పుల్లారావు అభివృద్ధి కార్యక్రమాల మీద అసత్య ప్రచారాలు చేసుకుంటూ ప్రజలను మరోమారు మోసం చేద్దాం అంటే, వైసీపీ నేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది కాలంలో బాబు షూరిటీ సరిగా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలకు సమాధానంగా ఇటీవల పత్రికా ముఖంగా టీడీపీ నేతలు మిమ్మల్ని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగింది. పస లేని ఆరోపణలు చేసిన మీకు, సదరు సవాల్ ను స్వీకరించే దమ్ము లేదు అని పార్టీ నేతలు తెలిపారు. ఇప్పటికైనా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని, ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటారని నేతలు తెలిపారు. ఇప్పటికైనా ఇటీవల మీరు చేసిన అసత్య ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ప్రజలకు తెలియజేయాలని, లేదా మీరే ఒక వేదిక, తేదీ, సమయం నిర్ణయిస్తే, ఈ ఏడాది పాటు కూటమి ప్రభుత్వం అమలుపరచిన హామీలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకటించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని చేస్తున్న జగన్ మోసాలు - పేటలో వేస్తున్న రజినీ వేషాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు తెలియజేశారు. ఒక్కొక్క హామీ అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతరం పాటు పడే మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అలాంటి వ్యక్తులపై నిందారోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మిన చందాన ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు. బాబు షూరిటీ - మోసం గారంటీ పేరుతో గ్రామాల్లో మీరు అసత్య ప్రచారాలు చేస్తే, జగన్ మోసాలు-రజినీ వేషాలు పేరిట మేము కూడా కార్యక్రమం చేపట్టి మిమ్మల్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు హెచ్చరించారు. పత్రికా సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటి తదితరులు పాల్గొనడం జరిగింది.

## అగ్ని బాధితునికి ఆర్థిక సాయం



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 23:**

ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన బాధితునికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందించినట్లు మండల గౌడ అధ్యక్షులు అనగాని ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన లుక్కా సీతారామయ్య పూరిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. అతను పేదవాడవుటచే అతనికి గుంటూరు, జిల్లా గీత బందు సేవా ట్రస్ట్ అధ్యక్షులు వీరంకి. రంగారావు గౌడ సంఘ తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గీత బంధు సేవా ట్రస్ట్ సభ్యులు అనగాని ఏడుకొండలు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,ఎంపీటీసీ వాకా వెంకట నారాయణ రావు, బొర్రా సాంబయ్య,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీ కొట్టిన ప్రైవేటు బస్సు






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 23**

నరసరావుపేట గడియారం స్తంభం దగ్గర బుధవారం తెల్లవారుజామున షిరిడీ నుండి గుంటూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. మారుతి సుధాశ్రీ ట్రావెల్స్‌కు చెందిన ఏపీ 39 టిఎ 8888 నంబర్ గల బస్సు, నరసరావుపేట పట్టణంలోని గడియారం స్థంభం సెంటర్ వద్ద, ఆగివున్న లారీని క్రాస్ చేయబోయే క్రమంలో డ్రైవర్ పొన్నగంటి నాగేశ్వరరావు (పొన్నూరు మండలం) నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడం ఊపిరి పీల్చే విషయంగా మారింది. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోయినా, బస్సు ముందు భాగంలో మాత్రం తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించి వాహనాలను క్లియర్ చేశారు. బస్సును రోడ్డుపక్కనకు తరలించి రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# వరుస చోరీలకు పాల్పడిన ఐదు గురు అరెస్ట్





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

వేరు వేరు దొంగాతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి సుమారు 10,20,000 లక్షల రూ.లు సుమారు 100 గ్రా.ల విలువైన బంగారపు వస్తువులు ,; సుమారు 700 గ్రా.ల విలువైన వెండి వస్తువులు స్వాధీనం చేసుకోవడమైనది. ఈ నెల 6 తరీఖున ఆర్టీసీ కాలనీ, మచిలీపట్నంలో మహంకాళి గురుతేజ శర్మ వారి ప్రక్కన గదిలో అద్దెకువుంటున్న మోపిదేవి వెంకట సత్య శ్రీనివాసు అనువరులు దిరాత్రి 7.00గంటల సమయములో . ఇంటికి తాళము వేసి, హోమము చేయుటకు గాను, కొజ్జిల్లిపేట వెంకటేశ్వరస్వామి వారి గుడికి వెళ్ళినాను. తిరిగి రాత్రి 9.00 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళము పగలగొట్టబడి వుంది, ఇంటిలోనికి వెళ్ళి చూడగా, బీరువా కూడా తెరిచి వున్నది, బీరువా లో చూడగా, బీరువాలో వుండవలిసిన 1) బంగారు గొలుసు -1, 21 గ్రాములు, 2) నాను త్రాడు -1, 20 గ్రాములు, 3) చెవి మాటీలు జత -1, 5 గ్రాములు, 4) చెవి దిద్దులు జత -1, 8 గ్రాములు, 5) లక్ష్మి దేవి ఉంగరం -1, వెంకటేశ్వరస్వామి ఉంగరం -1, 8 గ్రాములు, 6) బంగారం ముక్క -1, 6 గ్రాములు, 7) వెండి కుందులు -2, 20 గ్రాములు, 8) నగదు 1,05,000/- రూపాయిలు లేవు అదేవిదముగా ప్రక్కన ఇంటి తాళము కూడా పగలకొట్టి , వారి ఇంటిలోకి కూడా ప్రవేశించి, బీరువాలోని 1) బంగారు గొలుసు-1, బంగారు నల్లపూసల గొలుసు -1, 3) బంగారు లక్ష్మి దేవి రూపులు -3, 4) బంగారు వెంకటేశ్వరస్వామి ఉంగరం-1, 5) వెండి లక్ష్మి దేవి విగ్రహం -1, 6) వెండి వినాయక విగ్రహం -1, 7) వెండి పట్టీలు - 2 జతలు, 8) వెండి మెట్టెలు -4 జతలు, 9) వెండి కుంకుమ భరిణము -2, 10) వెండి గ్లాసు -1, 11) నగదు 7,000/- గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకు పోయినట్లు రిపోర్ట్ ఇవ్వగా మచిలీపట్నం పోలిస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. దానిపై కృష్ణ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాలమేరకు , బందరు డి.ఎస్.పి చప్పిడి రాజ ఆర్.పేట సీఐ కే. యేసుబాబు నేతృత్వంలో ప్రత్యేక టీంలు ఏర్పరిచి నిందితుల ఆచూకి కోసం గాలింపు చేపట్టడమైనది. ప్రత్యేక బృందంగా ఏర్పడిన మచిలీపట్నం పోలిస్ స్టేషన్ %ఐ।% మరియు బందరు సబ్-డివిజన్ క్రైమ్ సిబ్బంది అదునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఈ నేరానికి పాల్పడిన శ్రీనివాసనగర్ కాలనీ , బందరు కు చెందిన ముగ్గురు చట్టంతో ఘర్షణపడ్డ బాలురు ( సీసీఎల్ బాయ్స్) ను కొక్కిలిగడ్డ రాము, వల్లూరు సంతోష్ అనువారిని ఈ రోజు చిలకలపూడి పాండురంగ స్కూల్ వద్ద అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి, చోరి చేసిన బంగారం వెండి వస్తువులను ని స్వాదీనం చేసుకోవడమైనది. మచిలీపట్నం పరిదిలో బందరు తాలూకా పోలీసు స్టేషన్, చిలకలపూడి పోలీసు స్టేషన్ పరిదిలో నేరములు చేసినట్లు చెప్పినారు. ఈ ఐదుగురు నిందితులు దొంగతనాలు చేస్తూ వచ్చిన డబ్బులతో జలసాలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్నారు. వారి కదలికలపై సమాచారం అందుకున్న బందరు డిఎస్పి పర్యవేక్షణలో వారి సిబ్బందిచే ఏర్పరిచిన బృందం ఈరోజు సదరు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారిని అరెస్టు చేసి సుమారు పది లక్షలు విలువైన బంగారు వెండి వస్తువులను స్వాధీనపరచుకోవడం అయినది. కేసు దర్యాప్తులో పాల్గొన్న వారు:;బందరు ఎస్ డి పి ఓ చప్పిడి రాజ పర్యవేక్షణలో, ఆర్.పేట్ సీఐ కే. యేసుబాబు ఆద్వర్యంలో మచిలీపట్నం ఎస్సై బి. ప్రభాకరరావు, మచిలీపట్నం పి సి. 1905 -%ఔ%. శ్రీనివాసరావు, బందరు సబ్-డివిజన్ క్రైమ్ సిబ్బంది అయిన ఏఎస్ఐ . 1059- జే శ్రీనివాసు, కానిస్టేబుల్ .604- కే. శ్రీనివాసరావు, పిసి-359 -జి. కోటేశ్వరరావు, పి సి -1786- జి. రామకృష్ణ . సదరు సిబ్బందిని డి.ఎస్.పి అబినందించి రివార్డ్ అందించినారు.

## ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి




**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

ఆత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్టులో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమమునకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు గురువారం రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో జరగనున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వెంట సహాయ కలెక్టర్ ఫరీద్ జైద్, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి రామచంద్రరావు, ప్రొఫెసర్లు ఇతర అధికారులు ఉన్నారు.

## పట్టపగలే జంట హత్యలు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 23**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో బుధవారం ఉదయం జరిగిన దారుణ హత్యలు జిల్లా వ్యాప్తంగా కలకలం రేపాయి. చెక్ బౌన్స్ కేసులో నరసరావుపేట కోర్టుకు హాజరైన బాపట్ల జిల్లా సంతమగులూరు గ్రామానికి చెందిన విరస్వామి రెడ్డి మరియు ఆయన కుమారుడు ప్రశాంత్ రెడ్డి పై ప్రత్యర్థులు దాడి చేసి హత్య చేసిన ఘటన నరసరావుపేటలో తీవ్ర సంచలనంగా మారింది. విరస్వామి రెడ్డి మరియు ఆయన కుమారుడు ప్రశాంత్ రెడ్డి ఇద్దరూ గత కొన్ని సంవత్సరాలుగా బెంగుళూరులో స్థిరపడి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, ఈ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీల్లో భాగస్వాములతో తీవ్ర మనస్పర్థలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వివాదాల నేపథ్యంలో గడ్డం అనీల్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి, వీరిని లక్ష్యంగా చేసుకుని ఒంగోలు, అద్దంకి, నరసరావుపేట కోర్టుల్లో చెక్ బౌన్స్ కేసులు దాఖలు చేసిన విషయం తెలియవచ్చింది. కోర్టు వాయిదాల నిమిత్తం నరసరావుపేటకు వచ్చిన తండ్రీకొడుకులు బుధవారం ఉదయం కోర్టు సమీపంలోని హోటల్లో టిఫిన్ చేసిన అనంతరం బయటకు వస్తుండగా, అనీల్ కుమార్ రెడ్డి మరియు అతని తోటి వ్యక్తులు కలిసి వారిని బలవంతంగా కార్ లో కిడ్నాప్ చేసి హత్య చేసినట్టు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు %--% ఈ దాడి ఒక పన్నాగం కింద జరిగిందని హత్య చేసినవారు సంతమగులూరు మండలానికి చెందిన ఒక చిన్న ముఠాకు చెందినవారని తెలుస్తోంది. హత్యకు ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఏర్పడిన లాభనష్టాల వివాదాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు ప్రస్తుతం ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు ప్రారంభించి, నిందితుల అరెస్ట్‌కు చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ విభాగాలు విచారణ చేపట్టాయి అని అన్నారు. బాధితుల కుటుంబ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. ఈ హత్యలపై పల్నాడు జిల్లా పోలీసు శాఖ సంపూర్ణ సమాచారం సేకరిస్తోంది. త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## సమ్మె అనంతరం స్పెషల్ శానిటేషన్ మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు ఆదేశాలతో




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 23**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో బుధవారం సమ్మె అనంతరం స్పెషల్ శానిటేషన్ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు స్వీకారం చుట్టారు. కమిషనర్ ఆదేశాలతో శుభ్రతపై అధికారులు శక్తివంతమైన చర్యలు చేపట్టారు. ఇటీవల శానిటేషన్ సిబ్బంది సమ్మె కారణంగా పట్టణంలో ఏర్పడ్డ చెత్త పేరుకుపోయిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అంటువ్యాధులు, సీజన్ వ్యాధులు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సమ్మె విరమించిన వెంటనే అధికారులు మరింత బాధ్యతతో, యుద్ధ ప్రాతిపదికన శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ముఖ్యంగా గుంటూరు రోడ్, ప్రకాశ్ నగర్, ప్రాంతాల్లో చెత్తను తొలగించడంపై దృష్టి కేంద్రీకరించారు. గుంటూరు రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను జేసీబీల సహాయంతో తొలగించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ పి. రమాదేవి తన సిబ్బందితో మేస్త్రీలు శానిటరీ సూపర్వైజర్లు సమన్వయంతో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గుంటూరు రోడ్, ప్రకాశ్ నగర్, రైల్వే స్టేషన్ రోడ్డు, బైపాస్ ప్రాంతాల్లో శానిటేషన్ వాహనాలు, మరియు జేసీబీల సహాయంతో సుమారు 45 ట్రాలీలు చెత్తను తొలగించటం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు క్లియర్ మెసేజ్ ఇచ్చారు: నగర శుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వర్షాకాలం కారణంగా శుభ్రతపైనే మొదటి ముట్టడి చేస్తామన్న కమిషనర్ హెచ్చరికతో, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా మారారు. ఇకపై చెత్త పేరుకుపోవడానికి అవకాశమే ఉండదన్న దిశగా శానిటేషన్ డ్రైవ్ కొనసాగుతుందని శానిటరీ ఇన్స్పెక్టర్ పి రమాదేవి తెలిపారు. ప్రజలు కూడా సహకరించి తమ పరిసరాలను పరిశుభ్రంగాఉంచాలని, చెత్తను రోడ్లపై పడేయకుండా, మున్సిపాలిటీ నియమించిన చెత్త సేకరణ వాహనాలకు అందించాలని రమాదేవి కోరారు.

## మృతుని కుటుంబానికి నష్టపరిహార చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జులై.23**

గుంటూరు 34వ డివిజన్ దేవాపురంలో నిర్మాణములో ఉన్న కల్వర్టు స్లాబ్ కూలి మృతి చెందిన తోట అప్పారావు కుటుంబ సభ్యులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మున్సిపల్ కార్యాలయంలో రూ.5 లక్షల నష్ట పరిహార చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... దేవాపురంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరం. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవటానికి రూ.5 లక్షలు పరిహారంగా వారి కుటుంబాన్ని అందజేశాం. వారి కుటుంబ సభ్యులకు కుటుంబ పోషణ నిమిత్తం గుంటూరు రైతు బజార్ లో ఒక షాప్ ఇవ్వటానికి నగరపాలక సంస్థ అంగీకరించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వారి కుటుంబాన్ని ఆదుకోవటానికి తాము ఎప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు ప్రజల ఆశీస్సులు కావాలి. ఆళ్ళ హరి.




**పెన్ పవర్, గుంటూరు, జులై.23**

కొన్ని దశాబ్దాలుగా సమాజంలో పేరుకుపోయిన ఆర్థిక అసమానతలను తగ్గింపే పీ - 4 లక్ష్యమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జీరో ప్రాపర్టీ - పీ4 కార్యక్రమాన్ని 22 వ డివిజన్ శ్రీనివాసరావుతోటలో 70, 71, 72 సచివాలయాల పరిధిలో వార్డ్ సభను నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్యఅతిధిగా అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గత ఐదేళ్లలో విధ్వంసమైన వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మోదీ సహకారంతో పునర్నిర్మాణం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు మస్తిష్కం నుంచి పుట్టినదే పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ పార్ట్ నర్ షిప్ విజన్ అని కొనియాడారు. ఇందులో ప్రధానమైన లక్ష్యం అట్టడుగు స్థాయి కడు నిరుపేదలను అన్ని విధాలా వృద్ధిలోకి తీసుకురావటమేనన్నారు. ఈ నేపథ్యంలో పేదల్ని గుర్తించేందుకు జరుగుతున్న సర్వేలు పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. బీజేపీ జిల్లా నాయకురాలు నాయకులు విమలా దేవి మాట్లాడుతూ కేంద్రం సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. డివిజన్ టీడీపీ అధ్యక్షులు సాయి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పీ 4 కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు జూపూడి భవాని, నాజర్ వలి , సచివాలయం సిబ్బంది రాజశేఖర్ , శశాంక్ , శ్రీనివాస్ , పద్మ , సాంబశివరావు , స్రవంతి , శ్రీదేవి , మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డికి ఒక న్యాయమా చంద్రబాబు నాయుడుకి ఒక న్యాయమా- రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, జులై.23**



ఒకసారి ఆలోచించాలి ఈరోజు అన్ని సౌకర్యాలు కల్పించటం దుర్మార్గం గతంలో ఎన్నడు లేని విధంగా ఈరోజు జరుగుతుంది, ఇది దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అనేక స్కాముల్లో ప్రధానమైనది లిక్కర్ స్కామ్ దీనిలోఅవ నీతి.అరాచకంమానవహననం ఉన్నాయి. అప్పటి ఎంపీ ఆర్.ఆర్.ఆర్. అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు ఒక న్యాయమా అధికారులు అందరూ ఆలోచన చేయాల్సిన విషయం ఉందని ఇది మంచి పద్ధతి కాదు ఈ దుర్మార్గమైన చర్య ఆ మర్యాదలన్నీ వెనక్కి తీసుకోవాలి లేదా అంటే ధర్నా చేస్తాం జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య డిమాండ్ చేశారు, దీనికి కారకులు.ఈ దురాగతాలకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహకరించిన లేక భాగస్వాములైన వారిని ఎవ్వరినీ వదలరాదు. నిందితుల వరుసలో ప్రధానంగా ఉన్న యంపీ మిథున్ రెడ్డి కి అసలు మినహాయింపు ఉండరాదు. నాణ్యత లేని మద్యం సేవించటం వలన అనేక మంది బడుగు బలహీన వర్గాల కుటుంబాలు వీధిన పడ్డాయి.చాలా మంది అనాధల య్యారు. అనారోగ్యం పాలయ్యారు. ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితి.ఎట్టకేలకు సిట్ దర్యాప్తు బృందం సూక్ష్మ శోధన.ఎక్కడా ఒత్తిళ్ళకు లొంగకుండా ప్రలోభాల వలలో పడకుండా ఒక్కొక్కరినీ లాక్కొస్తు న్నారు.అయితే ఇటీవల అరెస్టు అయిన ఎంపీ మిథున్ రెడ్డి రకరకాల విన్యాసాల అనంతరం లొంగిపోయాడు. యధావిధి గా రిమండు విధించారు. వారికి కావలసిన సౌకర్యాల చిట్టా ప్రసారసాధనాల ద్వారా ప్రజలు తెలుసుకుని ఆశ్చర్యంతో మూర్ఛపోతు న్నారు.అతని న్యాయవా దుల బృందం ఇలాంటి విజ్ఞాపన చేసినప్పుడే తిరస్కరించా ల్సిన పరిస్థితి ఉంది.కాని జైలు అధికారులను నిలదీసే ప్రయత్నం అన్యాయం. నిందితులు ఎంతటి వారైనా చట్టాల ముందు ఒకటే అనుకోలేకపోతున్నాము. ఈ పోకడలు చూసి. ఇంకా అతనికి సౌకర్యాలు కల్పించకపో యినా అటువంటి ఆదేశాలు రాకపోయినా. ప్రజల్లో ఒకరకమైన నిర్లిప్తత చికాకు కనిపిస్తుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ లాగ రిమండ్ ఫ్రమ్ హోమ్ అనిపిస్తుంది.వారి చిట్టా చూస్తుంటే.అసలు ప్రజలు ఎలా చూస్తున్నారు.అనేది కూడా ఈ వ్యవస్థలు గమనించాలి. దారుణమారణహోమం చేసిన నిందితులకు గరుడపురాణం లోని శిక్షలు పడాలని జనమూ బాధితులు కోరుకుంటున్నారు. భావోద్వేగాలు పరిగణనలోకి తీసుకోకపోయినా. క్రిమిభోజనం.శూలదండన. కుంభీపాకం లాంటి కఠిన శిక్షలు విధించకపోయినా పర్వాలేదు. సకల సౌకర్యాలతో రిమాండ్ వద్దని ప్రజల వినతి.వ్యవస్థలకుఅధిపతులు.విచక్షణాధికారాలు కలిగిన వారు.యోచన చెయ్యాలి. చట్టాలు రాజ్యాంగము పట్ల ప్రజలకు భయభక్తులు గౌరవం నిలిపేలా ఆదేశాలు ఉండాలి.సత్యమేవ జయతే జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభం

### కమిషనర్ పులి శ్రీనివాసులు.



**పెన్ పవర్, గుంటూరు, జులై.23.**

ప్రధాన రహదారులను ట్రాఫిక్ రద్దీకి తగిన విధంగా సిద్దం చేసుకోవాలని, ట్రాఫిక్, రైల్వే, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంభర్ లో జిఎంసి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సంయుక్త సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు ప్రారంభమైనందున నగరంలో ప్రజల రాకపోకలకు జిఎంసి వైపు నుండి పక్కగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రత్యామ్నాయ రోడ్లలో ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు పూర్తి చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను, రోడ్లకు మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రైల్వే ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ 3 వంతెనల వద్ద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని,అలాగే సదరు వంతెన ప్రాంతాల్లో జిఎంసి చేపట్టాల్సిన డ్రైన్ నిర్మాణ పనులు ఉంటే చేపట్టాలని ఈఈని ఆదేశించారు. కంకరగుంట ఆర్యూబి వద్ద వర్షానికి నీరు నిలిచి రాకపోకలు జరగడానికి వీలు ఉండడం లేదని, అక్కడ ప్రస్తుతం ఉన్న మోటర్లకు అదనంగా ఏర్పాటు చేసి, వర్షాకాలం ముగిసే వరకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. రోడ్ల మీద ఆక్రమణలను నగరపాలక సంస్థ తొలగిస్తుందని, వాటిని పునరావృతం కాకుండా పట్టణ ప్రణాళిక సిబ్బందికి ట్రాఫిక్ పోలీస్ సహకరించాలన్నారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా నగరంలో ఇంకా ఏమైనా రోడ్ల అభివృద్ధి చేయాలని ట్రాఫిక్ పోలీసులు గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

సమావేశంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ట్రాఫిక్ సిఐలు అశోక్, వీరాస్వామి, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, ఏసిపిలు రెహ్మాన్, వెంకటేశ్వరరావు, డిఈఈలు నాగభూషణం, కళ్యాణరావు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## యార్డు చైర్మన్‌గా షేక్ కరీముల్లాకు సత్కారం: షేక్ గౌస్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 23:**

చిలకలూరిపేట : నూతనంగా యార్డు చైర్మన్‌గా ఎన్నికైన షేక్ కరీముల్లాను రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ ఘనంగా సత్కరించింది. తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గౌస్ దుశ్యాలవ తో షేక్ కరీముల్లాను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌస్ మాట్లాడుతూ, షేక్ కరీముల్లాకు ఇలాంటి మరెన్నో గొప్ప పదవులు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ ఇన్‌చార్జి ఆలీ, టౌన్ ప్రెసిడెంట్ మౌలాలి, మస్తాన్వలి, సుభాని, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర గవర్నరును కలిసిన బుద్ధప్రసాద్

### మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ సభకు ఆహ్వానం



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి వెలుదండ నిత్యానందరావు కలిసి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ సభకు ఆహ్వానించారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఆగస్టు 4వ తేదీ నుంచి ప్రారంభమై ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏడాది పాటు ఘనంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఆగస్ట్ 13వ తేదీన మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ఈ సభకు ఆహ్వానించారు. మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గవర్నరుకు తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం పక్షాన అజో విభో విష్ణుభోట్ల కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పాజోస్యుల సత్యనారాయణకు, మహారాష్ట్రలోని షోలాపూర్ తెలుగు భాషాభివృద్ధి సార్వజనిక గ్రంథాలయం వారికి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాలు అందించనున్నట్లు వివరించారు. వారి ఆహ్వానం మేరకు సభకు విచ్చేసేందుకు గవర్నర్ అంగీకారం తెలిపారు.

## గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం - కాగిత కృష్ణ ప్రసాద్



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

పెడన టౌన్ 19వ వార్డ్ లో "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలును ప్రజలకు వివరించి, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు బూత్ యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారుల సమీక్ష సమావేశం



**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 23:**

భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ రెవెన్యూ అధికారులకు బుధవారం సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. సమావేశానికి మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహశీల్దారు ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు రైతు కార్డులు మరియు మ్యూటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని వి ఆర్వోలను తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ గ్రీవెన్సుల గడువు 23 తో ముగుస్తుంది కావున విఆర్వోలు,గ్రామ వ్యవసాయ సహాయకుల తో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతీ లబ్ధిదారుడు, పథకం ద్వారా లబ్ధి పొందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తన్నీరు అరుణ ఫణి కుమార్,ఏఇఓలు, విఆర్వోలు,వి.ఎఎలు పాల్గొన్నారు.

## చినపులుగువారిపాలెంలో రచ్చబండ కార్యక్రమం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 23**

వైఎస్ఆర్సిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నాయకత్వంలో మండలంలోని గణపవరం పంచాయతీ చినపులుగువారిపాలెంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు అధ్యక్షతన బాబు షూరిటీ-మోసం గ్యారంటీ,రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ,వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు,వైఎస్ఆర్సీపీ నాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి,దేవరకొండ రమేష్,నాగలక్ష్మి,ఆట్ల నాగేశ్వరరెడ్డి,షేక్ తాజ్,పి.నాగరాజు రెడ్డి, పులుగు స్వామి రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజిన్ సర్కారుకు తిప్పలు తప్పవు

**కూటమికి ప్రధాన ప్రతిపక్షం ఎర్రజెండానే**
**ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం**
**వైసీపీకి ఇచ్చిన తీర్పే రేపు కూటమి వంతు కూడా**
**నాడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని**
**నేడు బిగించడమేంటీ**
**ఆగస్టు 5న విద్యుత్ ఆఫీసుల ఎదుట ధర్నా**
**పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణంలో**
**2సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే**
**సంపద సృష్టిస్తామంటూ 1.70 లక్షల కోట్లు అప్పులా**
**సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభలో**
**రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 23:**

కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందున మాది డబుల్ ఇంజిన్ సర్కారు అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం అని, మీ ఇంజిన్ కు బోల్టులు బిగించేందుకు ప్రజలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ఘాటుగా స్పందించారు. బుధవారం అద్దంకి పట్టణంలో సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభలు అట్టహాసంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని సిపిఐ పార్టీ భూపేష్ భవన్ నుంచి బంగ్లా రోడ్డు వరకు శ్రమ జీవుల మహా ప్రదర్శన జరిగింది. అనంతరం కామ్రేడ్ మానం వెంకటనారాయణ బహిరంగ సభ వేదిక వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రామకృష్ణతో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్.కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పార్టీ మహాసభలు ప్రతి మూడేళ్లకు ఒకసారి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా అద్దంకిలో సీపీఐ బాపట్ల జిల్లా 2వ మహాసభలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సీపీఐ శ్రేణులు ఆగస్టు 23న ఒంగోలులో జరిగే రాష్ట్ర 28వ మహాసభలకు కూడా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ దఫా నిర్వహిస్తున్న మహాసభలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈఏడాది డిసెంబర్ 26 నాటికి సీపీఐ పార్టీ శత వసంతాలోకి అడుగిడుగుతోందని ఆనందం వెలిబుచ్చారు. భారతదేశంలో రెండే పార్టీలు ఘనత సాధించాయని, వాటిలో మహాత్మాగాంధీ నేతృత్వంలోని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీనే వందేళ్ళ మైలురాయి చేరుకుందని గుర్తు చేశారు. ఈ నూతనోత్సాహంతో విజయవాడలో అంతర్జాతీయ సెమినార్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదవాడు అలాగే ఉన్నారని, రైతాంగం అప్పులపాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే చేతివృత్తుల సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. మూడు దఫాలుగా బిజెపి సర్కార్ కేంద్రంలో అధికారంలో ఉండి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. మోదీ నాయకత్వంలో 2.3 శాతం మాత్రమే దేశంలో పేదరికం ఉందని అంటున్నారు. అదే జరిగితే ఉచితంగా బియ్యం, నిత్యవసర వస్తువులు ఎందుకు పంపిణీ చేస్తున్నారని ప్రశ్నించారు. నేటికీ కూడు, గూడు, విద్య, వైద్యం అందనివారు కోట్లాదిమంది ఉన్నారని పేర్కొన్నారు. నానాటికి కష్టజీవుల జీవితాలు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. 55 శాతం మంది ప్రజలు వ్యవసాయం కోసం బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకొని వాటిని తీర్చలేక అప్పుల ఊబిలో చిక్కుకొన్నారని తెలిపారు.

**ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడా..**

2014లో మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారని నిలదీశారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీలను సైతం భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనూ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అవినీతి, లంచం లేకుండా ఏ ఒక్క పనీ జరగడంలేదని మండిపడ్డారు. దేశ సంపద ఒకరిద్దరు చేతుల్లో కేంద్రీకృతమై ఉందని, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారి ఆస్తులను కూడబెట్టారని విమర్శించారు. ఈ విధానాన్ని వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ రూపొందించి పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సీపీఐకు అధికారం లేదని కొందరు అంటున్నారు. అయితే ఇది ప్రజల, శ్రమజీవుల పార్టీ. అధికారం లేకపోయినా ప్రజాబలం ఉందని ఇటీవల కాలంలో జరిగిన ధర్నాకు వచ్చిన 30కోట్ల మంది ప్రజలే నిదర్శనం అన్నారు. 146 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నింపేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, ఇది లౌకిక రాజ్యాంగమని ఇలాంటి ఇక్కడ పనిచేయవన్నారు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో బీజేపీ తరపున సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఆ పనికి సరిపడరని పవన్ తో చేయించడం ఎన్డీయే కుట్రలో భాగమేనన్నారు. అన్ని మతాల సమ్మేళనంగా ఉన్న భారతదేశాన్ని హిందుత్వ దేశంగా మార్చేందుకు భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**గత వైసీపీకి ఇచ్చిన తీర్పే రేపు కూటమికి కూడా..**

గత వైసీపీ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి పోలీసు రాజ్యాంగాన్ని అమలు చేసిందని దుయ్యబట్టారు. నాడు జగన్ జనాల్లోకి రాకుండా, తనను ఎవరూ కలవకుండా కేవలం బటన్ నొక్కుతూ కాలయాపన చేశారని ఎద్దేవా చేశారు. రోడ్లు, ప్రాజెక్టులు, పరిశ్రమలు వంటివి ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని చెప్పారు. దాని ఫలితంగా ప్రజలు ఆయన పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన చూస్తే అభివృద్ధి జాడలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. 164 సీట్లతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వ పాలనలో రూ. 15480 కోట్లు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఎన్నడూ చూడలేదన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పారు. నేడు అవే మీటర్లు బిగించాలని చెప్పడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ విషయంలో అద్దంకి ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ పాత్ర ఏమీ లేదని, అంతా సీఎం చంద్రబాబుదే అన్నారు. ఇదిలాగే కొనసాగితే జనం మీ డబుల్ ఇంజిన్ కు బోల్టులు బిగించే పరిస్థితి త్వొందర్లోనే ఉందని హెచ్చరించారు. నాడు జగన్ ప్రభుత్వం ఆదానితో సోలార్ అగ్రిమెంట్ చేసుకుంటే తప్పుపట్టారు. ఈరోజు అదే వ్యక్తితో అగ్రిమెంట్ చేసుకోవడం ఏమిటని నిలదీశారు.

జమహిళలకు డబ్బులు ఇస్తే ఏపీ అమ్మేయాలా... కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని చెప్పారు. తీరా ఆ పథకం అమలు చేయాలంటే ఏపీని అమ్మెయాలని మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమలు చేయలేని హామీలు ఎందుకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 40 ఏళ్లుగా సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్న సీఎం చంద్రబాబు పాలనలో చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతుందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. ఏడాది పూర్తయినా వారి గోడు పట్టడం లేదని అన్నారు. అలాగే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడంలోనూ జాప్యం జరుగుతోందన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో జన సమీకరణ చేపట్టి, ఎర్రజెండా పార్టీ పోరాటాలు మొదలు పెడుతోందని సంకేతాలు ఇచ్చారు. ఇకపై కూటమి ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్ష పాత్రను సీపీఐ పోషిస్తోందని స్పష్టం చేశారు.

**21సార్లు ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు ఏమి తెచ్చారు..**

సీఎం చంద్రబాబు తనకు 76 ఏళ్ల వయసులో 21సార్లు ఢిల్లీలో ఎన్డీయే పెద్దలను కలిశానని గొప్పలు చెబుతున్నారు. అయితే అక్కడి నుంచి ఎన్ని నిధులు, ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారో ఏ రోజైనా ప్రజలకు వివరించారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును 150 అడుగుల ఎత్తును కుదించారని, అలాగే కేంద్ర పథకాలపై నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కేంద్రం వలన రాష్ట్రానికి ఒకేఒక్క ప్రయోజనం ఉందంటే అది యోగానే అని చమత్కరించారు. రాబోయే కాలంలో యోగాను ఒలింపిక్స్ కూడా పెట్టాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రామకృష్ణ తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఎర్రజెండా ఉద్యమం చేస్తుందని ప్రకటించారు.కష్టజీవుల అందర్నీ సమీకరణ చేసి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి నినదించిన గొంతుగా సిపిఐ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. కూలి పనికి న్యాయమైన కూలి రేట్లు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను చేసి సాధించామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు అర్హులకు పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సాధించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందన్నారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని సిపిఐ పార్టీ గత కొన్ని ఏళ్లగా పోరాటం చేస్తుందని ప్రభుత్వం ఇచ్చేంత వరకు విశ్రమించక ఉద్యమిస్తామని తెలిపారు. పేదలు ఇబ్బందులు పెడితే ఎదుర్కొనేందుకు ఎర్రజెండా ఎప్పుడు ముందుండి నడుస్తుందని జల్లి విల్సన్ తెలిపారు. కార్పొరేట్ శక్తులకు అడ్డగోలుగా దోచిపెడుతున్న ప్రభుత్వాలు పేదవాళ్లకు నివసించేందుకు స్థలం సాగు చేసుకునేందుకు భూమి ఇవ్వటంలో మీనమేషాలు లెక్కబెడుతుందని మండిపడ్డారు. పేదవాడికి సాగు భూమి, సొంత నివాస గృహం ఏర్పాటు చేయటం సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. ఆహార ఉత్పత్తి చేస్తున్న రైతులను రైతు కూలీలను చేతువృత్తులను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని రాబోయే కాలంలో పేదలకు రైతులకు హక్కుల కోసం న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు.సిపిఐ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ ఆర్. వెంకట రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు చిరుమల ప్రకాష్ బాబు, తుమ్మల పూర్ణ చంద్రశేఖర్, బక్క వెంకట రామకృష్ణారెడ్డి, నంబూరి సత్యం, బత్తుల శామ్యూల్ , జె. రత్న కుమారి, ఏటగిరి శ్రీనివాసులు, కె .ఎల్.డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు సర్పంచ్ కి షో కాజ్ నోటీసు -జారీ చేసిన బాపట్ల జిల్లా కలెక్టర్



**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 23:**

భట్టిప్రోలు పంచాయితీ కార్యదర్శి విధులకు ఆటంకం కల్పిస్తున్నారని, కార్యదర్శి విధుల్లో జోక్యం చేసుకుంటూ రాజకీయ పెత్తనాన్ని సాగిస్తున్న భట్టిప్రోలు గ్రామ పంచాయితీ సర్పంచ్ దారా రవి కిరణ్మయి కి బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. నోటీసులో తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు గ్రామ (ఎఫ్ఎసి)కార్యదర్శి మాంజీ నాయక్ మండలంలోని ఓలేరు గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయనను ఇటీవల భట్టిప్రోలు కార్యదర్శిగా ఆదనపు బాధ్యతలను అప్పగించడం జరిగింది. భట్టిప్రోలు గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గ్రామ సర్పంచి భర్త దారా చెన్నయ్య తన విధులకు ఆటంకం కల్పించటమే కాకుండా, స్టాకు రూముకు తాళాలు వేసుకుని తన ఆధ్వర్యంలో పెట్టుకున్నారని, ప్రతి రోజు పారిశుద్ధ్య సిబ్బంది హాజరు కూడా ఆయనే వేస్తున్నాడని, సిబ్బంది ఎక్కడికెక్కడికి పంపాలో ఆయనే నిర్ణయాలు చేస్తున్నారని, పంచాయతీ కార్యదర్శిగా ఉన్న తనకు ఎటువంటి భాధ్యతలు లేవన్నట్లు సర్పంచ్ భర్త వ్యవహరించటంపై ప్రస్తుత కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు రిపోర్ట్ నివేదించిన నేపథ్యంలో ఈమేరకు షో కాజ్ నోటీసు ఇస్తూ, 15 రోజులలో సంజాయిషీ ఇవ్వకపోతే చట్ట ప్రకారం సర్పంచ్ పదవి నుండి తొలగించబడునని ఈరోజు బాపట్ల కలెక్టర్ సర్పంచ్ కు నోటీసు జారీ చేశారు. ఈ విధంగా తన కార్యదర్శి విధులకు ఆటంకం కల్పిస్తున్నారని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి, గ్రామ పంచాయతీల చట్టం 1994 సెక్షన్ 25 ప్రకారం మరియు జీవో నెంబర్ 4 పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి 2022 జనవరి 7 ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు కొన్ని బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయా విధులలో పంచాయతీ సర్పంచి గాని ఉపసర్పంచ్ గాని వార్డు మెంబర్లు గానీ, పంచాయతీ కార్యదర్శి కి ఎటువంటి ఆటంకాలు కలిగించకూడదని ఉత్తర్వులో పేర్కొన్నారు. అటువంటి ఆటంకాలు కల్పించిన ఎడల పంచాయతీరాజ్ చట్ట ప్రకారం 194 సెక్షన్ 249(6) ప్రకారం సర్పంచిని ఎందుకు పదవి నుండి తొలగించకూడదు15 రోజుల్లోపు లిఖితపూర్వక సంజాయిషీ ఇవ్వాలని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉత్తర్వు సంఖ్య. 423/2025/ఎ 1/,తేదీ.18-7-2025 ద్వారా తెలియ వచ్చింది.ఈ మేరకు స్థానిక ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ కు ఈరోజు పోస్ట్ ద్వారా నోటీసులు జారీ అయినట్లు జిల్లా పంచాయతీ కార్యాలయం వర్గాలు తెలిపాయి.

## తీర ప్రాంత గ్రామాల రైతులు ఆందోళన చేందాల్సిన అవసరం లేదు -ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 23**

తీర ప్రాంత గ్రామాల రైతులు ఆందోళన చేందాల్సిన అవసరం లేదని రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు భరోసా ఇచ్చారు.కర్లపాలెం మండలంలో కట్టవాద పరిధిలో రైతుల ఆందోళనపై ఎమ్మెల్యే స్పందించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికను తీసుకుంటామని హామీ ఇచ్చారు.దీనికి సంబంధించి కొందరు దళిత నాయకులు ఎమ్మెల్యేను కలిసి స్వయంగా ఈ విషయమై విన్నవించారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయితి కట్టావాద,నర్రావారిపాలెం,మర్రికట్టవ గ్రామాలల్లోని రైతులకు సుమారు 500 ఎకరాల సాగుభూమి కలిగియున్నారు.అక్కడి లిఫ్ట్ ద్వారా పంపింగ్ చేసుకొని పంట పొలాలు సాగు చేసుకుంటున్నారు.దశాబ్ద కాలం క్రితం రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది.అయితే ఇటీవల ఆ ట్రాన్స్ఫర్ను అధికారులు తొలగించిన విషయమై రైతుల్లో ఆందోళన వ్యక్తం అయింది.మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఇక్కడ పరిస్థితి మీద ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.రైతుల పరిస్థితిపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సానుకూలంగా స్పందించారు.రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.పంట పొలాలకు నష్టం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులతో మాట్లాడారు.ఇందులో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.రైతులకు నష్టం జరిగే ఏ ఒక్క చర్యను కూడా సమర్థించబోమని వెల్లడిరచారు.నరేంద్ర వర్మ ఇచ్చిన భరోసాతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.రైతులను ఆదుకునే విధంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పందించిన తీరు పట్ల ఆయా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## వెల్లలచెరువులో ఉపాధి పనుల అవకతవకలపై పీడీ విచారణ



**పెన్ పవర్, జూలై 23, సంతమాగులూరు:**

వెల్లలచెరువులో ఉపాధి హామీ పథకం పనులలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు బాపట్ల జిల్లా డ్వామా పీడీ సీహెచ్ మార్తమ్మ బుధవారం విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె గ్రామంలో పర్యటించి, ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ప్రధానంగా ఉపాధి పనులు చేయని వారికి మస్టర్లు వేయించి , వారికీ నగదు జమ చేస్తున్నారని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పనులు చేసిన వారికి డబ్బులు చెల్లింపు చేయాలంటే 200 రూపాయలు పై అధికారులకు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ వసూలు చేశారని ఆరోపించారు. గ్రామంలో 700 మందికి జాబ్ కార్డులు వున్నాయని , 500 మందికి కూడా పనులు కల్పించలేదని వాపోయారు. ఇందుకు సంబంధించి పీడీ ఆన్లైన్ నందు పని వివరాలు పరిశీలించగా, పనికి వెళ్లిన వారి వివరాలకు బదులుగా వెళ్లనివారి పేర్లు నమోదు చేసి ఉండటాన్ని ఆమె గుర్తించారు. దీనిపై డ్వామా పీడీ మాట్లాడుతూ ఉపాధి పనులపై గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలను ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి వారి ఆదేశాలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని పిడి మార్తమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## పెదపులివర్రు-సూరేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది.

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 23:**

మండలం లోని పెదపులివర్రు-సూరేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ,ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ పంటలకు భీమా చేయించు కోవాలని సూచించారు.వరి పంటకి ఎకరానికి రూ 800 ల ప్రీమియం చెల్లించటం ద్వారా రూ 40,000 ల వరకు భీమా పొందవచ్చు న ని తెలిపారు.ఆయా గ్రామాల్లో వెద పెట్టిన వరి పంట ను పరిశీలించారు.వెద పద్ధతిలో వరి నాటిన రైతులకు తగు సూచలను అందించారు. నారుమడిలో పోషక లోపాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ లు కె.లక్ష్మీ ప్రసన్న, వి. బుష్,టి అఖిల, విహెచ్ ఏ గోపి రాజు, నరేష్,గ్రామ రైతులు నీలా రమేష్, పరుచూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

